ప్రజాశక్తి

సోమవారం 19 జూన్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

నేడు ఉప్పాలవారిపాలెంకు చంద్రబాబు

అమరనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించనున్న మాజీ సిఎం

ప్రజాశక్తి-చెరుకుపల్లి

పెట్రోలు దాడిలో గాయపడి మృతి చెందిన ఉప్పాల అమర్‌నాథ్ కుటుంబ సభ్యులను పరామర్శిం చేందుకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సోమవారం ఉప్పాలవారిపాలెం వస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు చంద్రబాబునాయుడు వస్తారని ఆయన తెలిపారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్

ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమి స్తామని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఉమా మహేశ్వరరావు హెచ్చరించారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు అధ్యక్షతన ఆఫీస్ బేరర్స్ సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లా డుతూ గత ఎన్నికల ముందు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని వాగ్దానం ఇచ్చి నేడు కొంత మందిని మాత్రమే రెగ్యులర్ చేస్తామని చెప్పటం వారిని మోసం చేయడ మేనని విమర్శించారు.. ఎన్నికల ముందు ఉద్యోగులందరికీ ఓల్డ్ పెన్షను ▶ 2లో

మాట్లాడుతున్న ఉమా మహేశ్వరరావు

పేరుకుపోతున్న ఉపాధి వేతనాలు

- నిలిచిన మూడు వారాల చెల్లింపులు
- జిల్లాలో రూ.100 కోట్లకు పైగానే బకాయిలు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు అందడం లేదు.వారు ఎలా బతకాలో కూడా ప్రభుత్వం ఆలోచించడం లేదు. ఏరోజుకారోజు కూలిచేసుకునే వాళ్లకు ఎక్కడైనా సాయం త్రానికి వేతనం ఇస్తారు. దాంతో వారు రోజువారీ జీవనం సాగిస్తారు పేదలు. కూలి డబ్బులు తీసుకెళ్లి అదే రోజు సాయంత్రం కావాల్సిన సరుకులు తీసుకుంటారు.రాత్రికి అదే తిండి. ఎప్పటి నుంచో రోజువారీ కూలీల బతుకులు ఇలాగే సాగుతున్నాయి.ఇది అందరికీ తెలిసిందే. అయితే గ్రామాల్లో ఏ పనులు లేని వారికి, వ్యవసాయ పనులు లేనపుడు పేదలకు కేంద్రం ఉపాధిహామీ పథకం కింద ఏడాదికి 100 రోజులు పనులు కల్పిస్తోంది. వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల వల్లనే కేంద్రం ఉపాధి చట్టాన్ని తెచ్చింది. అయితే ఈ పథకాన్ని కేంద్రం రానురాను నీరుగార్చే యత్నం చేస్తుంది. వేసవిలో ఈ పథకం కిందనే కుటుంబానికి వందరోజులు పనులు కల్పిస్తుంటారు. వేసవిలో కూడా లక్షలాది కుటుంబాలు ఈ పనులకు పోతున్నాయి. కూలితోనే జీవనం సాగిస్తున్నారు. ఈ కూలీలకు కూడా కేంద్రం సకాలంలో వేతనాలు ఇవ్వడంలేదు. జిల్లాలో ప్రస్తుతం ఏడు వారాలకు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయి. వాస్తవానికి రెండు వారాలకు ఒకసారి వేతనం ఇవ్వాల్సి ఉంది. ఇపుడు ఏకంగా ఏడు వారాల వేతనం ఇవ్వలేదు. మరి వారి కుటుంబాలు ఎలా గడవాలి? రెండు నెలలు ఏం తిని పనులు చేయాలి? ఎలా బతకాలి? అప్పులు చేయాలా? అనేది కేంద్రం ఆలోచించడం లేదు. జిల్లాలో ప్రస్తుతం 2.50 లక్షల మంది కూలీలు ఉపాధి పనులకు వెళ్తున్నారు. వీరికి వేతనం బకాయిలు సుమారు రూ.100 కోట్లు వరకూ ఉన్నట్లు అంచనా. మండలాల్లో చేసిన పనులను బట్టి పది కోట్లకుపైగానే బకాయిలున్నట్లు వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు తెలిపారు. వేతనాలు రాక కూలీలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక పనులు చేసే ప్రాంతాల్లోనూ ఇప్పటికే ఉన్న సౌకర్యాలు కూడా తీసేస్తున్నారు. మంచినీళ్ల మజ్జిగ, టెంట్లు లాంటివి గతంలో ఏర్పాటు చేశారు. ఇపుడు ఇవి ఎక్కడా కనిపించడం లేదు. ఇంటి నుంచి బాటిల్‌లో నీరు తీసుకు పోతున్నారు. అవి ఎండలకు వేడెక్కు తున్నాయి. వాటినే తాగుతున్నారు. గంట సేపటికే ఈ నీరు అయిపోతోంది. ఇలా నీటికి కూడా ఇక్కట్లు పడుతున్నారు. మండుటెండలో కాసేపు విశ్రాంతికి కూడా అవకాశం లేదు. చెట్లు ఉంటే సరి లేకుంటే ఎండలోనే ఉంటున్నారు. వడదెబ్బకు గురవుతున్నారు.కొంద ▶ 2లో

కష్టజీవుల సమస్యల పరిష్కారానికి

ప్రజా సంఘాల కార్యాలయం వేదిక కావాలి

సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎ. గఫూర్

ప్రజాశక్తి - బాపట్ల

కష్టజీవులు, పేదల సమస్యల పరిష్కారానికి ప్రజా సంఘాల కార్యాలయం వేదిక కావాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎంఎ. గఫూర్ తెలిపారు. బాపట్లలో పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల కార్యాల యం విస్తరణ పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య అధ్యక్షత వహించారు. తొలుత కామ్రేడ్ మోటూరి హనుమంతరావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సభలో గఫూర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా జిల్లాలు ప్రకటించిన నేపథ్యంలో బాపట్ల జిల్లా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాత బాపట్ల తాలూకా ప్రాంతం వామపక్ష భావజాలం, ఉద్యమానికి నిలయంగా ఉందన్నారు. పేదల సమస్యలపై పోరాడి పోలీసుల కాల్పుల్లో అనేక మంది అమరులయ్యారని తెలిపారు. వారి త్యాగాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో కార్మికరైతు, వ్యవసాయ కూలీ, విద్యార్థి, యువజన, మహిళ సంఘాలు జిల్లా కేంద్రంగా పనిచేసేందుకు ఉన్న కార్యాలయాన్ని విస్తరించుకుని పనిచేసేందుకు చేస్తున్న కృషికి అభ్యుదయవాదులు ప్రజలు సహకరించి చాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో కార్మికులు కష్టజీవులు సమస్యలు పెరుగు తున్నాయి. వాటిని పరిష్కరించాల్సిన ప్రభు త్వాలు కాలయాపన చేస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో కార్మికులు, కష్టజీవుల సమస్యలను గుర్తించి పరిష్కరం చేందుకు ఈ కార్యాల యాలు ఉపయోగ పడాలన్నారు. ప్రస్తుతమున్న ప్రభుత్వ విధానాలు పెట్టుబడి దారులకు ప్రజల సంపదను దోచిపెట్టే విధంగా ఉన్నాయని తెలిపారు. మోడీ ప్రభు త్వం ఆదాని, అంబానీ లకు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్మేస్తూ దేశంలో యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తుందన్నారు. మరోవైపు మైనార్టీ మతాలపై విద్వేషం పెంచే విధంగా తమ అనుకూల మీడియా, సినిమాల ద్వారా చూపించి ముస్లిం, క్రిస్టియన్ మతస్థులపై దాడులను ప్రేరేపిస్తుందన్నారు. రాష్ట్రంలోని ▶ 2లో

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు గఫూర్

గాడితప్పిన 'ఛీ'ఐ..

- మహిళలతో అసభ్య ప్రవర్తన
- సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేస్తున్న ఆడియోలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఆయన బాధ్యత కలిగిన ఓస్థాయి పోలీస్ అధికారి. బాపట్ల జిల్లా లోని పశ్చిమ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ఓ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌పై పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. సిఐ మహిళలతో అనైతిక ప్రవర్తనపై సామాజిక మాధ్యమాల్లో ఆడియోలు హల్ చల్ చేస్తున్నాయి. గత కొంతకాలంగా సిఐతో సన్నిహితంగా ఉన్నవారు, ఆయన అనైతిక కార్యకలాపాలకు సహకరించిన వారే పలు ఆడియోలను బహిర్గతం చేశారు. దీంతో సిఐ రాసలీలలు ,కులవివక్షతతో కూడుకున్న వేధింపులు బహిర్గతయ్యాయి. గతంలో చీరాల ప్రాంతంలో పని చేసిన ఈయన ఏనాడూ సక్రమంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించింది లేదు. పలు రకాల దందాలకు సహకరిస్తూ అక్రమార్జనకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సముద్రతీరంలోని రిసార్టులు కేంద్రంగా అనైతిక కార్యకలాపాలు చేశారన్న ప్రచారం ఉంది. అప్పట్లో సిఐ ప్రవర్తన కారణంగా తాను ఉరివేసుకుని చనిపోతున్నట్లు ఒకరు సెల్ఫీ వీడియో తీసి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. వైసిపి నాయకులు ఇటీవల ర్యాలీ నిర్వహించారు. ఆ సమయంలో ఓ కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్నాడు. అదే సమయంలో సిఐతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్న ఓ యువతి స్కూటీపై అటువైపుగా వచ్చింది. దీంతో కానిస్టేబుల్ స్కూటీ ఆపి కొద్దిసేపు ఆగి వెళ్లాలని సూచించారు. దీంతో ఆగ్రహించిన ఆమె కానిస్టేబుల్ పై అసభ్య పదజాలంతో దూషించింది. నీ సంగతి చూస్తా, నిన్ను సస్పెండ్ చేయిస్తానంటూ బెదిరింపులకు పాల్పడింది. దీంతో విస్తుపోయిన కానిస్టేబుల్ ఎందుకమ్మా అలా మాట్లాడతావు ర్యాలీ జరుగుతుందని కాబట్టి కొద్దిసేపు ఆగమని చెప్పాను అని సరి చెప్పాడు. అయినప్పటికీ ఆమె శాంతించలేదు. 'నేనెవరో తెలుసా నీకే తెలుస్తుందంటూ' ఫోన్ కట్ చేసింది. తర్వాత కానిస్టేబుల్ పేకాడు ఆడుతున్న వారి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నాడంటూ సిఐ అధికారులు ఫిర్యాదు చేశాడు.ఈ క్రమంలో కానిస్టేబుల్ ▶ 2లో

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

స్కీమ్ అమలు చేస్తామని, తనను గెలిపించమని చెప్పి అధికారం లో కి వచ్చిన నాలుగేళ్ళ తరువాత జిపిఎస్ ఇస్తామని చెప్పటం మాట తప్పడమేనని తెలిపారు. జిపిఎస్‌తో ఎలాంటి ఉపయోగం లేదని, ఒపిఎస్‌ను అమలు చేయాలని కోరారు. రాష్ట్రం లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. మెగా డిఎస్‌సి వేస్తామని ఊరిస్తున్నారని, వెంటనే డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పోలీసుల ద్వారా ప్రజా సమస్యలు, కార్మిక సమస్యలు పరిష్కారం కోసం చేసే పోరాటాలను అణచి వేసేందుకు చూడటం దారుణమన్నారు. ఇళ్ళకు వెళ్ళి నోటీస్‌లు ఇవ్వటం, స్టేషన్ లో కూర్చోబెట్టడం, ముందస్తు అరెస్టుల పోరాటాలను అణచివేయాలని చూడటం నియంతత్వ పోకడలకు నిదర్శనమన్నారు. టంగుటూరు మండలం రావివారిపాలెంకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్త కుటుబసభ్యులకు తగిన న్యాయం చేయాలని కోరారు. నష్ట పరిహారం చెల్లించాలని, ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధానర్యదర్శి ఎం.రమేష్ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ జి.శ్రీనివాసులు , పి.కల్పన, చీకటి శ్రీనివాసరావు, జివి.కొండారెడ్డి, టి.మహేష్, జివి.రాగయ్య, మాల్యాద్రి, డికెఎంజరఫీ ,రూబెన్స్, బంకా సుబ్బారావు, పి.ఆంజనేయులు చిరంజీవి, టి.రాము, ఆవులయ్య, పిసి కేశవరావు, ఐవి. రాగవమ్మ పాల్గొన్నారు.

పేరుకుపోతున్న ఉపాధి వేతనాలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రాంతాల్లో చేసే పనులు కఠినంగా ఉంటున్నాయి. అక్కడ నిలవడానికి నీడ కూడా ఉండటం లేదు.పైగా ఇపుడున్న వేతనం పెరిగిన ధరలకు పొంతన ఉండటం లేదని కూలీలు వాపోతున్నారు. వేతనాలు పెంచాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. కేంద్రం మాత్రం స్పందించడం లేదు. వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని, రోజువారీ కూలి రూ.600 పెంచాలనే డిమాండ్లతో ఈనెల 24న కలెక్టరేట్ వద్ద ఉపాధికూలీలతో ధర్నా నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం నేత కంకణాల ఆంజనేయులు తెలిపారు.

కష్టజీవుల సమస్యల పరిష్కారానికి ప్రజాసంఘాల కార్యాలయం వేదిక కావాలి

(మొదటి పేజీ తరువాయి)

అధికార, ప్రతిపక్ష పార్టీలు బిజెపి జపం చేస్తున్నాయని విమర్శించారు. విశాఖ ఉక్కును అమ్మేందుకు ప్రయత్నిస్తున్న బిజెపితో పొత్తు పెట్టుకొనేందుకు టిడిపి, జనసేన, వైసిపి పోటీ పడుతున్నాయన్నారు.ఆ పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కన్నా వారి రాజకీయ ప్రయోజనాలు కాపాడుకునేందుకు ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ఎలాంటి వనరులు లేవన్నారు. కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు సంఘటిత పరిచి వారి సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలు నెలకొల్పి పేదలకు ఉచిత విద్యనందించే విధంగా చూడాలన్నారు. బాపట్లలో మెడికల్ కళాశాల, వ్యవసాయ అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రారంభించేలా చర్యలు తీసు కోవాలన్నారు. టిడిపి చీరాల నియోజక వర్గ ఇన్‌ఛార్జి ఎంఎం. కొండయ్య, బాపట్ల మాజీ ఎంపిపి మానం విజేత మాట్లాడుతూ కార్యాలయ విస్తరణ పనులకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. .ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి. రమాదేవి, సిపిఎం రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. మణిలాల్, మజుందర్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకట్రామయ్య, రామారావు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం. ఆంజనేయులు, టి.కష్ణమోహన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి. మనోజ్ కుమార్, బి. ఆర్య. మహిళా సంఘం జిల్లా నాయకురాలు సుభాషిణి, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు బోనిగల సుబ్బారావు, సిఐటియు జిల్లా నాయకులు బాబూరావు శామ్యూల్, తిరుమలరెడ్డి, అగస్టీన్, పెన్షనర్ల సంఘం నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు సిపిఎం నాయకులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

నిందితులపై కఠిన చర్యలు: మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ఉప్పాల అమర్నాథ్ మృతి బాధాకరమని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర మంత్రి జోగి రమేష్ అన్నారు. ఆదివారం ఉప్పాల అమర్నాథ్ కుటుంబ సభ్యులను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావుతో కలిసి ఆయన పరామర్శించి ప్రభుత్వం అందజేసిన రూ.10 లక్షల చెక్కును అమర్నాథ్ తల్లికి అందజేశారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం మంజూరుతో పాటు, పక్కా గృహాన్ని నిర్మించి ఇస్తామని తెలిపారు. నిందితులపై పొక్సో చట్టంతోపాటు, పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో

బాధిత కుటుంబంతో మంత్రి, ఎంపి, అధికారులు

బాధిత కుటుంబానికి రూ.10 లక్షల చెక్కు అందజేస్తున్న మంత్రి జోగి రమేష్, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు

బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, రేపల్లె ఆర్డీవో జే పార్థసారథి, తహశీల్దారు డి మల్లికార్జునరావు, ఈ కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూరగాని లక్ష్మి, మాజీ ఎంపిపి చెన్ను కోటేశ్వరరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ బాలాజీ, నగరం జడ్‌పిటిసి మన్యం నాగమణి, వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ చెన్ను కోటేశ్వరరావు, బొర్రా శ్రీనివాసరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భూసార పరీక్షలతో సాగు ఖర్చులు తగ్గుతాయి..

ప్రజాశక్తి-అద్దంకి

భూసార పరీక్ష ఫలితాల ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని ధర్మవరంలో భూసార పరీక్షల కోసం నమూనా సేకరించారు. మండలంలో మొత్తం 558 శాంపిళ్లు సేకరించనున్నామని, రెండు రోజుల్లో నమూనాలు మొత్తం సేకరించి బాపట్ల మట్టి పరీక్ష కేంద్రానికి పంపించి వాటి ఫలితాలు వెంటనే రైతులకు అందించి వాటికి అనుగుణంగా ఎరువుల వాడకం చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కోటేశ్వరరావు, విఎఎ షారోన్ రోజీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిపిఎం నేత మోటూరు 22వ వర్థంతి

ప్రజాశక్తి-రేపల్లె

సీపీఎం అగ్రనేత రేపల్లె నియోజకవర్గ తొలి శాసనసభ్యుడు, మాజీ రాజ్యసభసభ్యులు కామ్రేడ్ మోటూరి హనుమంతరావు 22వ వర్థంతి సభ స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆదివారం జరిగింది. సీపీఎం సీనియర్ నాయకులు జి దానియేలు మోటూరు హనుమంతరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్టంలో కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకులుగా, రాజ్యసభ సభ్యుడుగా, రేపల్లె తొలి శాసన సభ్యుడుగా పనిచేసిన మోటూరు అప్పటి గుంటూరు జిల్లా భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో ఒక పేద కర్షక కుటుంబంలో 1917వ సంవత్సరంలో జన్మించారన్నారు. ప్రజాశక్తి తెలుగు వార్తాపత్రిక వ్యవస్థాపకుడుగానూ, సంపాదకుడిగానూ వ్యవహరించారన్నారు. 1948లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. 1952లో రేపల్లె నియోజకవర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు పోటీ చేసి గెలిచారన్నారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడ్డాక శాసనసభలో ఉపనాయకుడిగా వ్యవహరించారు. నిరంతరం రైతు, కార్మిక ఉద్యమాల్లో ఉన్న మోటూరు హనుమంతరావు నేటి యువతకు ఆదర్శమని అన్నారు. ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండేవారు. బంజరు భూములు పేదలకు పంపిణీ చేయాలని పెద్దఎత్తున పోరాటం నడిపారన్నారు. రేపల్లె ప్రాంత ప్రజా సమస్యలపై తన ఉద్యమ ప్రస్థానం ప్రారంభించి ఆంధ్ర రాష్ట్ర ప్రజా జీవితంలో తుదిశ్వాస విడిచే వరకు పోరాటాలు నడిపారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు జి దానియేలు, కె రమేష్, జి ధర్మరాజు, యు రామకృష్ణ ప్రసాద్, కె మరియదాసు, ఎం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రేపల్లెలో మోటూరుకు నివాళి

భట్టిప్రోలు: సిపిఎం అగ్రనాయకులు, రేపల్లె తొలి శాసనసభ్యులు, ప్రజాశక్తి మాజీ సంపాదకులు కామ్రేడ్ మోటూరు హనుమంతరావు 22వ వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోటూరు హనుమంతరావు స్వగ్రామం వెల్లటూరులోని ఆయన విగ్రహానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో గొప్ప నాయకుడుగా, రాజ్యసభ సభ్యునిగా ఉండటమే కాక నిరంతరం వ్యవసాయ కార్మికులు, రైతులు, ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశారన్నారు. ప్రస్తుత యువత ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. అదేవిధంగా వెల్లటూరు గ్రామంలో ఉన్న సిపిఎం నాయకులు పమిడిముక్కల లక్ష్మణరావు స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మణరావు స్మారకార్థం గుంటూరు లో పార్టీ కార్యాలయానికి పమిడిముక్కల లక్ష్మణరావు స్మారక భవణంగా నామకరణం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జి సుధాకర్, నాయకులు వి వెంకట్రామయ్య, జి నాగరాజు, ఎం సత్యనారాయణ, కె రామస్వామి, బోస్, సుబ్బారావు తదితరులు ఉన్నారు.

మోటూరుకు నివాళి అర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి

గాడితప్పిన 'ఛీ'ఐ..

(మొదటి పేజీ తరువాయి)

పక్క నియోజకవర్గంలోని పోలీ స్టేషన్‌కు, కులవివక్షతను జీర్ణించుకున్న సిఐ ఇతర సామాజికవర్గానికి చెందిన వారిని టార్గెట్ చేసినట్లు సమాచారం. అందులో భాగంగా స్టేషన్ రైటర్‌గా ఉన్న వ్యక్తిని తొలగించి మరో వ్యక్తిని నియమించారు. తనకు నచ్చని కానిస్టేబుళ్లకు ట్రాఫిక్ డ్యూటీలు ,నైట్ డ్యూటీలు, హాస్పిటల్ డ్యూటీలు వేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. దీంతో గంత్యరం లేక కొందరు కానిసేబుళ్లు ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిపోయారు. కొంత మందిపై తప్పుడు ఆరోపణలు చేసి విఆర్‌కు బదిలీ చేయించాడు. ఈ క్రమంలో సిఐతో సన్నిహితంగా ఉన్న యువతి ఆయన మాట్లాడకుండా ఆయన ఫోన్ నంబరును బ్లాక్ లిస్టులో పెట్టింది. తనతో సన్నిహితంగా ఉండే యువతి మరో యువకుడితో చనువుగా ఉండడం చూసి సదరు వ్యకితో సిఐ గొడవపడ్డాడు. చంపుతా అని బెదిరింపులకు పాల్పడ్డారు. ఇద్దరూ పరస్పరం దాడులకు దిగారు. కళాశాల మైదానంలో జరిగిన ఈ గొడవ చూసి సిఐ ప్రేమాయణం అంటూ విస్తృతంగా ప్రచారం జరిగింది. సిఐతో సన్నిహితంగా ఉన్నవారు, మధ్యవర్తులుగా ఉన్నవారు ఇతర గొడవల కారణంగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు. అయితే తనతో ఉంటూ వేరే వక్తులతో కూడా తిరిగారంటూ సిఐ వారిని కేసుల నుంచి రక్షించలేదు. ఈ క్రమంలో సిఐ ప్రేమాయణాలు, అవకతవకల గురించిన ఆడియోలు బహిర్గతం అయ్యాయి. ఫలితంగా సిఐ సామాజిక మాధ్యమాల్లో ట్రెడింగ్‌లో కొచ్చారు. సిఐ బాధితులు తమ వద్ద ఉన్న వీడియోలు, ఆడియోలు పోలీసు ఉన్నతాధికారులకు అందజేనున్నట్లు సమాచారం.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.418/2019

పాలుగుళ్ళ నాగలక్ష్మి ...వాది
వర్సెస్
పెండేల హనుమంత కిరణ్ కుమార్ ...ప్రతివాదులు

ప్రతివాది అడ్రస్:-
పెండేల హనుమంత కిరణ్ కుమార్
తండ్రి : హనుమంతరావు (లేట్)
7వ వార్డు, గర్రేవారివీధి, గిద్దలూరు టౌన్,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది నీకు కోర్టు నుండి సమన్లు పంపిననూ తీసుకోనందున నీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై దావానందు నీకు ఏమైనా ఆక్షేపణలుయున్న యెడల తేది:19-06-2023న ఉదయం 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట నీవు స్వయముగా గానీ లేదా వకీలు గారి ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేంది. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడును.

(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

పిడతల రాజశేఖర రెడ్డి
స్థలం : గిద్దలూరు **వాది తరపు అడ్వకేట్,**
తేది :18.06.2023 **గిద్దలూరు,**
సెల్ నెం: **9948897433**

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో
ఓ.ఎస్.నెం: **162/2020**

Between:
గ్రంథి రామకృష్ణ ...వాది
వర్సెస్
కొమెర వీరబ్రహ్మం ...ప్రతివాది

To
కొమెర వీరబ్రహ్మం, తండ్రి కోటేశ్వరావు,
ప్లాట్ నేం.304, శ్రీనివాస అపార్ట్ మెంట్స్,
కొణిదెన రోడ్, మార్టూరు గ్రామం & మం.
బాపట్ల జిల్లా.

ఇందు ప్రతివాదిపై వాది ప్రోనోటు దాఖలు రొఖ్ఖం వసూలు నిమిత్తం పైకోర్టు వారి యందు దావా దాఖలు చేసి యున్నారు. కానీ ప్రతివాదికి శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినను ఉద్దేశపూర్వకంగా తీసుకోనందున వాది అభ్యర్ధన మేరకు శ్రీ కోర్టు వారు పత్రికా ప్రకటన ద్వారా ప్రతివాదికి వాయిదా తేదీ తెలియ చేయవలసిందిగా ఆర్డర్ వేసినందున ఈ ప్రకటన ద్వారా ప్రతివాది కి తెలియజేయునది ఏమనగా పై దావాలో మీరు ది: 23-06-2023 తేదీన శ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు మీరు స్వయంగా కానీ, మీ తరపున లాయర్ గారి ద్వారా కానీ హాజరై ఆక్షేపణలు తెలియచేయవలసింది అని అట్లు హాజరు కానీ యెడల మీ పరోక్షమందు దావా తీర్మానం చేయబడును అని అందులకు మీరు బద్దులు అగుదురు అని ఇందుమూలముగా తెలియ చేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

చిలకలూరిపేట
తేదీ 18-06-2023
వాయిదా తేదీ 23-06-2023 **డి.వి. నాగరాజు**
వాది తరుపు న్యాయవాది
చిలకలూరిపేట
98493 61677

విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి

- రూ.5 లక్షల మేర నష్టం
- జీవనాధారం కోల్పోయిన పాడి రైతు
- విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే కారణం
- బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి: సిపిఎం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

విద్యుత్ షాక్ తగిలి ఐదు గేదెలు మృతి చెందిన సంఘటన ఆదివారం అమ్మనబ్రోలులో జరిగింది. దీంతో రూ.5 లక్షల మేర నష్టం వాటిల్లింది. ఒకపక్క వ్యవసాయం నష్టాలు చవిచూడటంతో రైతాంగం వ్యవసాయానికి దూరమవుతున్నారు. ఈ నేపథ్యంలో కుటుంబ పోషణకు ఎక్కువ మంది పాడిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన సాంబశివరావు ఐదు పాడిగేదెలను మేపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రెక్కాడితే గాని డొక్కాడని సాంబశివరావు కుటుంబానికి పాడిమీద వచ్చే ఆదాయంతోనే కుటుంబం గడుస్తోంది. ఈ నేపథ్యంలో రోజులాగే ఆదివారం ఉదయం నీటికోసం పొలంలో ఉన్న కనపర్తి ఎత్తిపోతల పథకం కాలువకు వదిలారు. వినోదరాయునిపాలెం సబ్‌స్టేషన్ నుంచి వీరన్నపాలేనికి వెళ్లే విద్యుత్ లైను కనపర్తి ఎత్తిపోతల పథకం కాలువ క్రాస్ చేస్తూ వెళ్లింది. అక్కడ ఎటువంటి విద్యుత్ స్తంభం వేయకుండా కర్రకు ఇన్సులేటర్ వైరు బిగించారు. అది గాలికి పడి తీగలు కిందకు వేలాడుతూ ప్రమాద భరితంగా మారాయి. వాటిని సరిచేయాలని పలుమార్లు గ్రామస్తులు, రైతులు విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ విద్యుత్ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. వారి నిర్లక్ష్యం ఫలితంగా నీళ్లకు వెళ్లిన సాంబశివరావు గేదెలకు విద్యుత్ తీగలు తగలడంతో అయిదు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. వాటిలో రెండు గేదెలు కాలువలో పడి మృతిచెందగా మరో రెండు గేదెలు ఒకచోట, మరో గేదె మరోచోట పడి మృతి చెందాయి. ఈ ప్రమాదంలో రూ.5 లక్షల మేర నష్టం వాటిల్లింది. దీంతో తమ కుటుంబ జీవనం ఎట్లా గడవాలని బాధితులు భోరున విలపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే తమ గేదెలు చనిపోయాయని, నష్టపరిహారం చెల్లించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

మృతిచెందిన గేదెలతో బాధితుడు సాంబశివరావు

సాంబశివరావు కుటుంబాన్ని ఆదుకోవాలి: సిపిఎం

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా సాంబశివరావుకు చెందిన పాడిగేదెలు చనిపోయాయని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు జె జయంతి బాబు కోరారు. విద్యుత్ తీగలు కిందకు వచ్చి ప్రమాదభరితంగా ఉన్నాయని, కనపర్తి ఎత్తిపోతల పథకం కాలువ క్రాస్ వద్ద స్తంభం వేసి సరిచేయాలని పలుమార్లు రైతులు, గ్రామస్తులు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు సమస్యను పరిష్కరించకుండా పెడచెవిన పెట్టి ఐదు గేదెల మృతికి కారణమయ్యారు.

నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ అధికారులు సాంబశివరావుకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు జె జయంతిబాబు డిమాండ్ చేశారు.

మృతిచెందిన యువకుడు

వాహనాలు ఢీకొని యువకుడి మృతి

ప్రజాశక్తి- కొమరోలు

బేస్తవారిపేట మండలం పూసలపాడు గ్రామ సమీపంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. బొలెరో, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ద్విచక్ర వాహనదారుడు సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతుడు కొమరోలు మండలం రెడ్డిచర్ల గ్రామానికి చెందిన కాశీ నాగేశ్వరరావు(27)గా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని బేస్తవారిపేట ఎస్ఐ మాధవరావు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం కంభం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తున్నామని తెలిపారు.

విద్వేష ప్రసంగాలతో పెనుముప్పు

ప్రజాశక్తి-బాపట్ల

ప్రపంచవ్యాప్తంగా జాత్యహంకారం, ముస్లిం వ్యతిరేకత, అసహనం పెచ్చరిల్లిపోతూ, అవమానకరమైన వివక్షతతో కూడిన భాషను ఉపయోగిస్తూ పలువురు నాయకులు విద్వేష ప్రసంగాలను చేస్తున్నారని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబా అన్నారు. ఆదివారం అంతర్జాతీయ విద్వేషాల ప్రసంగాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గోడ ప్రతులను ఆయన ఆవిష్కరించారు. సాయి బాబా మాట్లాడుతూ విద్వేష ప్రసంగాలు హింసకు దారితీస్తాయని అన్నారు. ప్రజా స్వామ్య విలువలైన సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అంశాలకు విఘాతం కలుగుతుంద న్నారు. మానవత్వానికి పెద్దపీట వేస్తూ అందరినీ గౌరవించవలసిన నైతిక బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ప్రతి ఒక్కరి హక్కులను పరిరక్షించాలని అన్నారు. విద్వేష ప్రసంగాల ముప్పుపై ప్రజలకు అవగాహన కలిగించడానికి ఏటా జూన్ 18న అంతర్జాతీయ విద్వేష ప్రసంగాల వ్యతిరేక దినోత్సవంగా పాటించాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చింద న్నారు. సామాజిక మాధ్యమాలు సాంకేతిక అభివృద్ధి వల్ల ఈ విద్వేష ప్రసంగాల ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా అధికంగా ఉందన్నారు. వీటిని వ్యతిరేకించవలసిన బాధ్యత మానవాళి మొత్తంపై ఉందని అన్నారు. మానవీయతను చాటుకోవాల్సిన సందర్భం ఇదని అన్నారు. పట్టణంలోని టౌన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో దొంగలు పడ్డారు

రూ.లక్ష విలువ గల బీడు ప్లేట్లు చోరీ

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

దొంగలు దేనినీ వదలడం లేదు. మనిషి మరణం అనంతరం మృతదేహాన్ని దహనం చేయడానికి వినియోగించే ఇనుపస్టాండ్‌తో కూడిన బీడు ప్లేట్లను సైతం వదిలి పెట్టకుండా తస్కరిస్తున్నారు. మండల కేంద్రం మార్టూరులో శనివారం అర్ధరాత్రి తర్వాత హిందూ శ్మశాన వాటికలో దొంగలు చోరీకి పాల్పడి శవాల్ని దహనం చేయడానికి ఉపయోగించే బీడు ప్లేట్లును రాత్రికిరాత్రే మాయం చేయడం ఆదివారం కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక చెరువు బావి రోడ్డులోని బలరాం కాలనీ హిందూ శ్మశాన వాటికలో స్థానిక వైసిపి నాయకులు కాకోలు రామారావు సహకారంతో శవాలను దహనం చేయడానికి శాశ్వతంగా భవనం నిర్మించి అందులో దహన సంస్కారాలు నిర్వహించడానికి సుమారు రూ.లక్ష విలువ చేసే ఐరన్ బీడు ప్లేట్లను ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం హిందూ శ్మశాన వాటిక మీదుగా పొలాలకు వెళ్లే రైతులు అక్కడ బీడు ప్లేట్లు లేకపోవడంతో అవాక్కయి వెంటనే స్థానికులకు సమాచారం ఇవ్వడంతో విషయం వెలుగులోకి వచ్చింది. దీనిపై స్థానికులతో కలిసి వైసిపి నాయకులు కాకోలు రామారావు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దహన సంస్కారాలు నిర్వహించడానికి ఏర్పాటు చేసిన ఇనుప బీడు ప్లేట్లు చోరీకి గురవ్వడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. జరిగిన ఘటనపై దర్యాప్తు చేసి చోరీకి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

మీడియాతో మాట్లాడుతున్న ఎస్‌కె జిలానీ

ముస్లిములపై బీజేపీ దాడులు అరికట్టాలి

ప్రజాశక్తి-చీరాల: దేశంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాద ధోరణితో వ్యవహరిస్తూ ముస్లిములపై దాడులకు తెగపడుతు న్నారని వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె జిలానీ పేర్కొన్నారు. ఉత్తరాంచల్ రాష్ట్రంలో ముస్లింలపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఆదివారం పేరాలలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిలానీతోపాటు పలువురు నాయకులు మాట్లాడుతూ ఉత్తరాంచల్ రాష్ట్రంలో హిందూమత స్థలం అనే పేరుతో బ్రిటీష్ కాలం నుంచి నివాసం ఉంటున్న ముస్లింలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టేందుకు బీజేపీ ప్రభుత్వం పూనుకుందని ఆరోపించారు. భారతదేశం సర్వమత సమ్మేళనం అని నీతి వాక్యాలు బోధించే బీజేపీకి కులమతాల మధ్య చిచ్చుపెట్టడం మంచిదికాదని అన్నారు. ముస్లిం జాతిపై బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సిగ్గుచేటుగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో నజీర్, బుజ్జి, ఇమ్రాన్, కరిముల్లా, యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం

చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భగలాముఖి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి ఆదివారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమావాస్య హోమ కార్యక్రమాలలో పాల్గొన్నారు. తొలుతగా ప్రోటోకాల్ ప్రకారం ఆర్డిఓ బాపట్ల, ఎమ్మార్వో, ఎంపిడివో పివి పాలెం, బాపట్ల కోర్టు న్యాయమూర్తులు సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ఆలయంలో పూర్ణకుంభ స్వాగతం పలికి వేద స్వస్తితో వేద ఆశీర్వచనం అందించారు. నూతన వస్త్రాలు, అమ్మవారి జ్ఞాపికతో కార్యనిర్వాహణాధికారి జి నరసింహమూర్తి సత్కరించారు.

కరెంటు తీగలు తగిలి వరి గడ్డి ట్రాక్టర్ దగ్ధం

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్లలో విద్యుత్ తీగలు తగిలి వరిగడ్డి ట్రాక్టర్ దగ్ధమైంది. ఆదివారం జమ్ములపాలెం పై ఓవర్ బ్రిడ్జిపై ఈ సంఘటన చోటు చేసుకుంది. హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. గడ్డి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్‌లో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. బ్రిడ్జి ఎక్కే సమయంలో అక్కడి కరెంట్ తీగలు గడ్డితో ఉన్న ట్రాక్టర్‌ను తాకుతూ వెళ్లాయి. ఫ్లైఓవర్ బ్రిడ్జి ఎక్కిన తర్వాత ట్రాక్టర్ డ్రైవర్ శివకృష్ణారెడ్డి గడ్డివామికి కరెంటు తీగలు తగిలిన విషయాన్ని గమనించాడు. అప్పటికే మంటలు ట్రాక్టర్ మొత్తం వ్యాపించాయి. బాపట్ల మండలం మూలపాలెం నుంచి పాత చీరాలకు అధిక లోడుతో ఈ వరిగడ్డి ట్రాక్టర్ వెళతోంది. ఎగిసిపడుతున్న మంటలను అదుపులోకి తెచ్చేందుకు స్థానికులు చేసిన ప్రయత్నం ఫలించలేదు. దీంతో అగ్నిమాపకదళ సిబ్బంది హుటాహుటిన సంఘటన ప్రదేశానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. సుమారు రెండు గంటల పాటు ఫ్లైఓవర్ మీద ట్రాఫిక్ స్తంభించిపోయింది. అధిక లోడు వల్లే ఈ ప్రమాదం జరిగిందని బాపట్ల జిల్లా ఫైర్ ఆఫీసర్ మాధవ నాయుడు తెలిపారు. పాత చీరాలకు చెందిన పోతురాజురెడ్డికి చెందిన ట్రాక్టర్‌గా గుర్తుచామన్నారు. సుమారు 3 లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం జరిగిందని వివరించారు.

మంటలు ఆర్పుతున్న ప్రజలు

వసతులు లేకుండా ఇళ్లు కట్టాలనడం సరికాదు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

జగనన్న లేఔట్లలో లబ్ధిదారులకు కనీస వసతులు కల్పించకుండా బలవంతంగా గృహాలు నిర్మించాలనటం సరికాదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గృహాలు నిర్మించకపోతే నోటీసులు ఇచ్చి పట్టాలు తొలగిస్తామని అధికారులు హెచ్చరించటాన్ని తప్పుబట్టారు. జగనన్న కాలనీల్లో నీటి వసతి, రహదార్లు, మురుగు పారుదల సౌకర్యం లేదని, రెండు ట్రక్కుల మెరకతో బేస్మెంట్ ఎలా పూర్తవుతుందని ఆయన ప్రశ్నించారు. లోతట్టు ప్రాంతంలో మాగాణి భూముల్లో ఇచ్చిన స్థలాలకు కనీసం ఐదు అడుగుల మేర మెరక తోలించాల్సి ఉందని, ఏపూటకాపూట కూలి చేసి తెచ్చుకుని తినే నిరుపేదలు వసతులు లేకుండా గృహాలు ఎలా నిర్మిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న కాలనీ భూములు కొనుగోలు దగ్గర నుంచి ప్లాట్లు పంపిణీ, మెరకలు తోలించటం తదితర అంశాలలో తీవ్ర అవినీతి జరిగిందని ఆరోపించారు. పేదలుగా ఉన్న లబ్ధిదారులు వారి స్తోమతను బట్టి ఇళ్లు కట్టుకుంటారని అలాంటిది బలవంతంగా బెదిరించి గృహ నిర్మాణాల చేపట్టాలని ఒత్తిడి తేవటాన్ని మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి వాకా శేషబాబు, నాయకులు, కుక్కల వెంకటేశ్వరరావు, పులిమి డోలా శివకుమార్, మాచర్ల నాగరాజు, కాట్రగడ్డ గోపాల్, రాయన ప్రసాదరావు, బొర్రా గాంధీ తదితరులు ఉన్నారు.

తెలుగుదేశం ఆధ్వర్యంలో రచ్చబండ

ప్రజాశక్తి-చిన్నగంజాం

గడిచిన నాలుగేళ్ల కాలంలో పరిష్కారం కాని సమస్యలను అధ్యయనం చేసేందుకు పార్టీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని పెదగంజాంలో ఆదివారం టీడీపీ కార్యాలయంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకోవటంతో బాటు టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టో గురించి వివరించారు. ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి టీడీపీ మేనిఫెస్టోను వివరించి పార్టీకి మద్దతు కూడగట్టాలని చెప్పారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

రాష్ట్రంలో గాడితప్పుతున్న శాంతిభద్రతలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి రమాదేవి

ప్రజాశక్తి-బాపట్ల

రాష్ట్రంలో రోజురోజుకూ దాడులు, అత్యాచారాలు, హత్యలు పెద్ద ఎత్తున పెరుగుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు గాడి తప్పుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి రమాదేవి ఆందోళన వ్యక్తం చేశారు. చెరుకుపల్లి మండలంలో దారుణ హత్యకు గురైన అమర్నాథ్ హత్య ఘటనపై బాపట్ల జిల్లా సిపిఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో డిజిపి దిశ చట్టం ద్వారా పెద్దఎత్తున కేసులు పరిష్కారం అవుతున్నట్లు గొప్పలు చెప్పటం సిగ్గుచేటన్నారు. దిశ పేరుతో 28 వేల కేసులు నమోదయ్యాయి. వాటిలో ఎఫ్ఐఆర్ అయినవి కేవలం 2 వేల 7 వందల కేసులు మాత్రమేనన్నారు. మిగిలిన కేసులన్నీ ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా కౌన్సెలింగ్ పేరుతో బాధితులకు న్యాయం చేయకుండా మభ్యపెడుతున్నారని, దిశ పేరుతో కేసులు పరిష్కారం అవుతున్నాయని డీజీపీ ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. 2020తో పోల్చుకుంటే 25 శాతం మేర ప్రతి ఏడాది దిశలో నమోదవుతున్న కేసుల సంఖ్య పెరుగుతోందన్నారు. అయితే నేర ప్రవృత్తి తగ్గుతుందని, మహిళలపై దాడులు తగ్గుతున్నాయని, అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. చెరుకుపల్లి మండలంలో పక్కా పథకం ప్రకారం విద్యార్థిని పెట్రోల్ పోసి కాల్చిచంపితే ఈ ఘటనను అక్కడ స్థానిక నాయకులు మభ్యపెట్టడానికి ప్రయత్నం చేశారని, విద్యార్థి, యువజన, వివిధ ప్రజా సంఘాలు ఆందోళన చేస్తే తప్పని పరిస్థితుల్లో దోషులను అరెస్టు చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇటువంటి ఘటనలు మరలా జరగకుండా ఉండాలంటే ఫాస్ట్ ట్రాక్ కేసుగా పరిగణించి 21 రోజుల నుంచి 40 రోజుల్లోపు ఇతర రాష్ట్రాల్లో ఏ విధంగా అయితే శిక్షలు వేస్తున్నారో అదేతరహాలో దోషులను శిక్షించాలన్నారు. చెరుకుపల్లి విద్యార్థి అమర్నాథ్ హత్య ఘటనలో నిజంగా రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే 21 రోజుల్లోపు దోషులకు శిక్ష పడేలాగా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవడానికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా అదేదో దయతో ఇస్తున్నట్లుగా పది లక్షలు ఇచ్చి చేతులు దులుపుకోవడం సిగ్గు చేటన్నారు. తండ్రి లేని కుటుంబంలో అమర్నాథ్ కూడా చనిపోవడంతో తల్లి, అతని మీద ఆధారపడిన మరో మైనర్ బాలిక ఉన్న నేపథ్యంలో ఆ కుటుంబ పోషణ కోసం భూమి సదుపాయం కల్పించి సోదరి చదువు బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు. చదువు పూర్తయిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఆ రకంగా కాకుండా అంగన్‌వాడీ ఉద్యోగం ఇస్తామని కన్నీళ్లు తుడిచే ప్రయత్నం చేయడమంటే చిత్తశుద్ధి లేకపోవడమేనని అన్నారు. ఇలాంటి ఘటనల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తూ దోషులు బహిరంగంగా బయట తిరిగే అవకాశం కల్పిస్తే రాష్ట్రంలో అమర్నాథ్ హత్య లాంటి ఘటనలు పునరావృతమయ్యే ఆస్కారం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు కుటుంబాల తగాదా అని స్థానిక అర్బిడి డీఎస్పి అక్కడ అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు ఈ కేసును పక్కదో పట్టించడం మానుకోవాలని ఎప్పటి నుండో రాజోలు స్కూలుకు వెళుతున్న విద్యార్థులను వేధిస్తున్న ఘటనలు అక్కడ జరుగుతున్నప్పటికీ అవేమీ పరిగణలోకి తీసుకోకుండా కేవలం అమర్నాథ్ సోదరి వేధింపులను అమర్నాథ్ హత్య ఘటనను రెండు కుటుంబాలకు పరిమితం చేయాలనుకుంటే సిపిఎం పార్టీగా చూస్తూ ఊరుకోదని చెరుకుపల్లి మండల వ్యాప్తంగా ఈ ఘటనను ప్రచారం చేసి దోషులకు శిక్షపడేంత వరకు పోరాడతామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్, సిహెచ్ మణిలాల్, సిహెచ్ మజుందార్, ఎన్ బాబూరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రమాదేవి

మాట్లాడుతున్న మంత్రి జోగి రమేష్

కుల రాజకీయాలు తగదు: మంత్రి

ప్రజాశక్తి-చెరుకుపల్లి

కుల రాజకీయాలు చేస్తూ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మానుకోవాలని మంత్రి జోగి రమేష్ అన్నారు. ఆదివారం ఉప్పాలవారిపాలెం గ్రామంలో ఉప్పాల అమర్నాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కులాలను అడ్డు పెట్టుకొని రాజకీయ లబ్ధి పొందడం చంద్రబాబు నాయుడుకు అలవాటని, కులాలను తాకట్టు పెట్టే సంస్కృతి రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్య ప్రసాద్ మానుకోవాలని, కుల గౌరవాన్ని పెంచాలని ఆయన హితవు పలికారు. సంఘటన జరిగిన వెంటనే నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు, బాధిత కుటుంబానికి తగిన సహాయం అందజేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారని జోగి రమేష్ పేర్కొన్నారు. కులాలను బీసీ కులాలను తన కాళ్ల దగ్గర తాకట్టు పెట్టుకున్న సంస్కృతి చంద్రబాబు నాయుడుదని, తాము అందించే పథకాలకు ఎలాంటి కులము మతము లేవని తెలిపారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన నేపథ్యంలో కుల రాజకీయాలు చేయడం అనగాని సత్యప్రసాద్ నైజానికి నిదర్శనమని ఎంపీ మోపిదేవి విమర్శించారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, మాజీ ఎంపీపీ చెన్ను కోటేశ్వరరావు, బొర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ల వద్ద ధర్నా

ప్రజాశక్తి-భట్టిప్రోలు

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేనేత ఐక్య కార్యాచరణ ఆధ్వర్యంలో చేపట్టిన సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురుగుడు సత్యనారాయణ, జి బాలాజీ, దీపాల సత్యనారాయణ, బట్టు నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

మాట్లాడుతున్న హనుమంతరావు

హేతుబద్ధ ఆలోచనలు పెరగాలి

ప్రజాశక్తి-బాపట్ల

మానవుల్లో హేతుబద్ధ ఆలోచనను ప్రేరేపించడమే హేతువాద, మానవవాద ప్రధాన లక్ష్యమని భారత హేతువాద సంఘ అధ్యక్షులు కుర్రా హనుమంతరావు అన్నారు. ఆదివారం బాపట్ల ఎన్జీవో హోంలో జరిగిన హేతువాద మానవవాద అధ్యయన తరగతుల్లో ఆయన ప్రసంగించారు. మనుషులు సహజంగానే హేతుబద్ధ ఆలోచన చేయగలవారని, అయితే మతాలు విశ్వాసాలను ప్రచారం చేసి వారిలో అభ్యుదయ భావాల ఆలోచనలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. భారత హేతువాద సంఘ కోశాధికారి షేక్ బాబు మాట్లాడుతూ మానవజాతి స్వేచ్ఛగా, స్వతంత్రంగా, వివేకంతో జీవించే అవకాశం ఉండాలన్నారు. భారత హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ మాట్లాడుతూ మానవుల్లో విశ్వ అవగాహన పెరగాలన్నారు. విశ్వాన్ని సృష్టించలేమని, నాశనం చేయలేమని ఆధునిక విజ్ఞానం చెబుతుందన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసర్ కారుమంచి విజయ్ కుమార్, విశ్రాంత లెక్చరర్ గోరంట్ల శాంతారాం, బాపట్ల హేతువాద సంఘ అధ్యక్షులు కరణం రవీంద్రబాబు, రాష్ట్ర హేతువాద సంఘ సహాయ కార్యదర్శి సింహాద్రి యలమందారెడ్డి, కరణం రవీంద్రబాబు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

వైద్యశిబిరంలో 1735 మందికి పరీక్షలు

ప్రజాశక్తి-చీరాల: సమాజ సేవలో తమవంతు బాధ్యతగా రమేష్ హాస్పిటల్స్ సమాజంలో ప్రజలందరికీ వైద్యం అందాలనే దృక్పథంతో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో ఆదివారం చీరాల కామధేను కాంప్లెక్స్ వద్ద ఉన్న రమేష్ స్పెషాలిటీ క్లినిక్‌లో ఏర్పాటు చేసిన ఉచిత మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం విశేష స్పందన లభించింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన ఈ శిబిరానికి చీరాల నలుమూల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య పరీక్షలు చేయించుకునేందుకు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భోజన వసతిని ఎంఎం కొండయ్య ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా రమేష్ హాస్పిటల్స్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మమత రాయపాటి మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో లేని ప్రాంతాలలో ఇలాంటి వైద్య పరీక్షలు, నిపుణులైన వైద్యులతో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, ఇప్పటి వరకు 1200కు పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని అందులో భాగంగా చీరాల ప్రాంత ప్రజలు సుమారు 1735 మంది హాజరు కాగా మెడికల్ క్యాంపును నిర్వహించి వైద్య పరీక్షలతోపాటు మందులను ఉచితంగా పంపిణీ చేశామన్నారు. రమేష్ హాస్పిటల్స్ బిజినెస్ హెడ్ డాక్టర్ కార్తీక్ చౌదరి మాట్లాడుతూ కార్డియాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ, యూరాలజీ, పల్మనాలజీ, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, ప్రత్యేక అంటు వ్యాధుల వైద్య నిపుణులు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారని తెలిపారు. అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ జాయింట్ కమిషన్ ఇంటర్నేషనల్ గుర్తింపు కలిగిన ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరులో ఉన్న ఏకైక 350 పడకల రమేష్ హాస్పిటల్స్‌లో అవయవ మార్పిడి చికిత్సల నుంచి అన్ని రకాల క్లిష్టమైన సూపర్ స్పెషాలిటీ వైద్య చికిత్సలను అందిస్తున్నామని అన్నారు. రమేష్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని రమేష్‌బాబు సంకల్పంతో రమేష్ హాస్పిటల్స్ ఆరోగ్య భాగ్యం పథకం ద్వారా ప్రత్యేకమైన రాయితీలతో ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తిక్, పలువురు వైద్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థి అమర్నాథ్‌కు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న టిడిపి శ్రేణులు

బాపట్లలో కొవ్వొత్తుల ర్యాలీ

ప్రజాశక్తి-బాపట్ల

రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలం ఉప్పలవారిపాలెంలో వైసీపీ కార్యకర్త వెంకటేశ్వర్‌రెడ్డి చేతిలో అన్యాయంగా హత్యకు గురైన విద్యార్థి ఉప్పాల అమరనాథ్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బాపట్ల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం బాపట్ల అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. 'గంజాయి మత్తులో వైసిపి సైకోలు' అనే బ్యానర్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ, సలగల రాజశేఖర బాబు, పల్లం సరోజిని, నక్కల వెంకటస్వామి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-చీరాల

స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2023-2024 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదల అయిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రమణమ్మ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం 2023-2024 నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాలుగు సంవత్సరాల ఆనర్స్ డిగ్రీ ను ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఈ నెల 19 నుంచి 24 వరకు ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 26 నుంచి 30 వరకు వెబ్ ఆప్షన్ ఎంపిక, జులై మూడున సీట్లు కేటాయింపు జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులు ఎన్‌సిసి, స్పోర్ట్స్ తదితర కోట కింద స్పెషల్ క్యాటగిరి సీట్లు భర్తీ కోసం విజయవాడ ఎస్ఎస్ఆర్ కళాశాలలో ఈ నెల 21 నుంచి 23 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. కాబట్టి ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు.

గృహ నిర్మాణాలు వేగవంతం

జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-చీమకుర్తి

జగనన్న కాలనీ లేవుట్లలో గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. చీకుమర్తి మండలం ఆర్‌ఎల్‌పురం పంచాయతీ సచివాలయం పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే టిజెఆర్.సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డితో కలిసి బూచేపల్లి వెంకాయమ్మ నిర్వహించారు. పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారికి ఎల్‌రాజుపాలెం గ్రామస్తులు ఘన స్వాగతం లభించింది. అనంతరం వారు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు జగనన్న కాలనీ లేఅవుట్లలో గృహాలు నిర్మించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నట్లు జడ్‌పి చైరపర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ గృహాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు .ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. అనంతరం ఎల్‌రాజుపాలెంలో రూ.84 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు, రామతీర్థంలో రూ.77 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనుల శిలాఫలకాలను బూచేపల్లి వెంకాయమ్మ,ఎమ్మెల్యే సుధాకరబాబు, మాజీ ఎమ్మెల్యే

శిలా ఫలాకాన్ని ఆవిష్కరిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వేమాశ్రీనివాసరావు, ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు,గ్రామ సర్పంచి పుల్లగూర రమణమ్మ, ఎంపిటిసి అహరోన్, వైసిపి నాయకులు గోగినేని తిరుపాలు, ప్రతాప్‌కుమార్, పద్మ ,పమిడి ఆంజనేయులు, నరసింహారావు పాల్గొన్నారు.**దర్శి :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. దర్శి నగరపంచాయితీలోని 7వ వార్డు, పొదిలి

గడప గపకూలో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

రోడ్డులో బాలాజీ వెంచర్, గాంధీనగర్‌లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వైవి. సుబ్బయ్య, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, వైసిపి మండల కన్వీనరు వెన్నపూస వెంకటరెడ్డి, ఎంపిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కీసరి రాంభూపాల్‌రెడ్డి, నాయకులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, గోళ్లపాటి అచ్చయ్య, వార్డు కౌన్సిలర్లు ఆవుల గోపి, మోహన్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం

వైసిపి నాయకుల అడ్డదారులు

- బోగస్ ఓట్ల పేరుతో
- అర్హుల ఓట్ల తొలగింపు యత్నం
- బిఎల్‌ఒలపై నాయకుల ఒత్తిడి
- అతినీతిపై అధికారులకు
- ఫిర్యాదు చేసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతో అధికార పార్టీ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారు. అందులో భాగంగా ప్రతిపక్ష పార్టీ టిడిపికి చెందిన ఓట్లను తొలగించే యత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. వైసిపిపై ప్రజలల్లో వ్యతిరేకత కనిపిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్షాలకు ఖచ్చితంగా ఓట్లు పడే గ్రామాలు, వార్డులను ఎంచుకుని బూత్ లెవల్ అధికారులు రెవెన్యూ సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి వివిధ కారణాలతో టిడిపి ఓట్లను తొలగించే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. బోగస్ ఓట్ల తొలగింపు పేరుతో టిడిపి ఓట్లను భారీగా తొలగించడం ద్వారా రానున్న ఎన్నికల్లో గెలవాలని వైసిపి నేతలు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో తమకు అనుకూలంగా పని చేసే అధికారులను నియమించుకుని ఓట్ల తొలగింపు పర్వానికి తెర లేపినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అధికార పార్టీ నేతల ఒత్తిడితో కొత్తగా దరఖాస్తు చేసుకున్న ఓటర్లను సైతం రిజెక్ట్ చేస్తున్నారు. ఓటర్లకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఓటు హక్కును తొలగించడం, రెండు చోట్ల ఓటు ఉన్నాయని చెబుతూ ఓట్లు తొలగిస్తున్నారు. స్థానికంగా లేరని, బోగస్ ఓట్లు అంటూ భారీగా ఓట్లను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాలు, వార్డుల్లో బిఎల్‌ఒలను డమ్మీలుగా చేసి అధికార పార్టీ నేతలే ఓట్లు తొలగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.ఈ మేరకు పర్చూరు నియోజక వర్గ టిడిపి నేతలు ఎన్నికల అధికారులకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు.బోగస్ ఓట్లను తొలగిస్తున్నామని అధికార పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. అధికార పార్టీ నేతలు బిఎల్‌ఓలతో సమావేశాలు నిర్వహించడం, బెదిరింపులకు పాల్పడుతూ భయాందోళన గురిచేస్తున్నారు. అర్హులైన ప్రతిపక్ష ఓటర్లను తొలగించాలని ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తుంది. ఓటర్ల తొలగింపు ఏ ప్రతిపాదికన చేస్తున్నారు..? దానికి ప్రామాణికం ఏమిటి..? నోటీసులు ఇవ్వకుండా, స్పష్టత లేకుండా ఎలా ఓట్లు తొలగిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. 2019 ఎన్నికల తర్వాత ఎన్ని ఓట్లు తొలగించారు. ఓటర్లకు నోటీసులు ఇచ్చారా లేదా, ఎంతమందికి నోటీసులు ఇచ్చారు, వారి అనుమతితోనే ఓట్లు తొలగించారా అనే అంశంపై సమగ్ర సమాచారం అందించాలని కోరుతున్నారు. ఒకే ఓటరుకు రెండు చోట్ల ఓటు ఉంటే ఒకే చోట ఉంచుకునే ఆప్షన్ అతనికే ఉంటుందని, ఓటర్లకు తెలియకుండా డిలీట్ చేయడం సరికాదంటున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి పులివెందులలో ఓటు ఉందని, ఆయన ప్రస్తుతం తాడేపల్లి లో ఉంటున్నారని అందుకని పులివెందులలో ఆయన ఓటు తొలగించరూ కదా అని పేర్కొంటున్నారు. రాజ్యాంగం ప్రకారం 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ఉందని, రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును కాల రాయాలని చూడటం చట్టం వ్యతిరేకమని టిడిపి నాయకులు చెబుతున్నారు. వైసిపి నేతల అవినీతిపై టిడిపి పర్చూరు నియోజక వర్గ నాయకులు తాటి నాగేశ్వరరావు, గొట్టిపాటి వెంకట్రావు, కామినేని జనార్ధన్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

సత్తా చాటిన జార్జి ఫార్మసీ విద్యార్థులు

ప్రజాశక్తి-మార్కాపురం

ఎపి పిజిసెట్, ఇసెట్ ప్రవేశ పరీక్షా ఫలితాలు శని వారం విడుదల అయ్యాయి. ఫలితాల్లో మార్కాపురం జార్జి ఫార్మసీ కళాశాల విద్యార్థులు సత్తా చాటినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేష్ ఆదివారం తెలిపారు. చివరి ఏడాది చదువుతున్న విద్యార్థులు 29 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు యాన తెలిపారు. డి. వైష్ణవి 56 ర్యాంకు, సర్వేశ్ కుమార్ 21వ ర్యాంకు, శివశంకర్ 250వ ర్యాంకు, మానస 328వ ర్యాంకు, సురేష్‌బాబు 328వ ర్యాంకు సాధించినట్లుతెలిపారు. 2000 లోపు ర్యాంకులు చాలా విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆ కళాశాల అధినేత డాక్టర్ ఆదిములపు సతీష్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ స్టెల్లా సతీష్ అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ మార్కాపురంలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం జార్జి ఫార్మసీ కళాశాలకే సాధ్యమని చెప్పారు.

యంత్ర పరికరాలు అందజేత

గిద్దలూరు రూరల్ : ప్రధాన మంత్రి కృషి సంచాయి యోజన, జిల్లా నీటియాజమాన్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పిఎస్ఐ నిధులతో మండల పరిధిలోని సంజీవరాయనిపేట గ్రామంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు చేతుల మీదుగా రైతులకు వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయం చేసేందుకు రైతులకు అవసరమైన పనిముట్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు,పాల్గొన్నారు.

ఏడుగుండ్లపాడులోని ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో ప్రజాశక్తి వ్యవస్థాపక సంపాదకులు కామ్రేడ్ మోటూరు హనుమంతరావు వర్ధంతి ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటూరు హనుమంతరావు చిత్రపటానికి ప్రజాశక్తి ఒంగోలు బ్రాంచి మేనేజర్ ఎంఎల్‌వి. ప్రసాదరావు, బ్యూరో ఎస్‌వి. బ్రహ్మం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి సిబ్బంది జి. శ్యామ్‌బాబు, వై.శ్రీనివాసులు, ఎ. బ్రహ్మయ్య, ఎస్.సురేష్‌కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- ఒంగోలు

22న బాస్కెట్ బాల్ క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఉమ్మడి ప్రకాశం జిల్లాస్థాయి బాస్కెట్ బాల్ జూనియర్ బాలబాలికల క్రీడా జట్ల ఎంపిక ఈనెల 22న కందుకూరు టిఆర్ఆర్ జూనియర్ కాలేజీ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సోమినేని సురేష్, టి.సుబ్బారావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 2005 జనవరి 1 తరువాత జన్మించిన వారు మాత్రమే ఎంపికలకు అర్హులన్నారు. జిల్లాస్థాయిలో ఎంపికైన జట్లు ఈనెల 29 నుంచి జూలై 2 వరకు నూజివీడు డిఆర్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా తరుపున పాల్గొనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు వివరాలకోసం 9866126955 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

సన్మానం అందుకుంటున్న ఖాదర్ బాషా

ఖాదర్‌బాషాకు సేవా పురస్కారం

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తికి చెందిన సామాజిక కార్యకర్త షేక్ ఖాదర్‌బాషా జాతీయ విశిష్ట సేవాసేవా పురస్కారాన్ని అందుకున్నారు. లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా మరియు ఏపూరి బ్రదర్స్ గుడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బాపట్లలో నిర్వహించిన జాతీయ పురస్కార వేడుకల్లో ఖాదర్‌బాషాకు ఈ పురస్కారం అందజేశారు ఖాదర్‌బాషా ముస్లింల అభివృద్ధి కోసం చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం అందజేశారు. బాపట్ల ఐసిడిఎసిపిడి కె.ఉమా చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ అధికారి వేమా రామాంజనేయులు, లిటిల్‌చాంప్స్ అకాడమీ కార్యదర్శి స్వరరావు, ఏపూరి బ్రదర్స్ పౌండేషన్ అధ్యక్షుడు సాలెంరాజు, గుంటూరు సంతోష్ మనోజ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేత

మార్కాపురం : అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న బాధితులకు నిధులు మంజూరయ్యాయి. మండల పరిధిలోని రాయవరం గ్రామానికి చెందిన చల్లా రోహిత్‌కు రూ. 3,33000, మార్కాపురం పట్టణానికి చెందిన సానికొమ్ము సాంబశివారెడ్డికి రూ. 50 మంజూరయ్యాయి. బాధితులకు మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ఆదివారం చెక్కులు అందజేశారు.

సుబ్బారెడ్డిని పరామర్శిస్తున్న జంకె వెంకటరెడ్డి

సుబ్బారెడ్డికి జంకె పరామర్శ

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఇటీవలే శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ఆదివారం సుబ్బారెడ్డిని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సుబ్బారెడ్డిఇని పరామర్శించిన వారిలో జంకె తనయుడు రామాంజనేయరెడ్డి, వైసిపి నాయకులు పంబి వెంకటరెడ్డిఉన్నారు.

అప్పుడే హడావుడి..!

- వరుస చోరీలతో ప్రజల బెంబేలు
- నిందితులను పట్టుకోవడంలో నిర్లక్ష్యం

ప్రజాశక్తి-శింగరాయకొండ

పోలీసులు చోరీ జరిగినప్పుడు చేసే హడావుడి ఆ తర్వాత కనిపించలేదు. చోరీ జరిగిన రోజు మాత్రం సిఐ నుంచి కానిస్టేబుల్ వరకూ హడావుడి చేస్తున్నారు. మరుసటి రోజు నుంచి పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం శింగరాయకొండలో వరుస చోరీలు జరుగుతున్నాయి. చోరీకి గురైన సొత్తు మాత్రం రికవరీ కావడం లేదు. చోరీలు జరిగినప్పుడు నూతన టెక్నాలజీ ద్వారా ఇతర ప్రాంతాల పోలీసులు నిందితులను చిటికలో కని పెడుతున్నారు. శింగరాయకొండ పోలీసులు మాత్రం చోరీ కేసుల విషయంలో పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఎవరైనా పోలీసు అధికారి ఇక్కడ కొత్తగా విధుల్లో చేరినప్పుడు వారం రోజులపాటు హడావుడి చేస్తున్నారు. ఆ తర్వాత పట్టించుకోవడం లేదు. శింగరాయకొండలో చోరీలు జరుగుతుంటే ఇక్కడి పోలీసులు జిల్లా కేంద్రమైన ఒంగోలులో రాత్రిపూట గస్తీ నిర్వహించడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత అక్టోబర్ 14న శింగరాయకొండలో ఏడు గహాల్లో చోరీ జరిగింది. 13 సవర్ల బంగారు ఆభరణాలు, రెండు లక్షల నగదు, ఓ బైకును అపహరించారు. అప్పుడే బాధ్యతలు చేపట్టిన సిఐ దాచేపల్లి రంగనాథ్ చోరీలకు గురైన గృహాలను పరిశీలించారు. ఆ తర్వాత అప్పటి ఒంగోలు డిఎస్‌పి యు.నాగరాజు ఘటన స్థలాలను పరిశీలించారు. వారం రోజుల్లో దొంగలను పట్టుకుంటామని మీడియాతో చెప్పారు.అప్పటి నుంచి ఇప్పటి వరకూ నిందితులను పట్టుకున్నది లేదు. చోరీకి గురైన సొత్తును రికవరీ చేసి కూడా లేదు. బాధితులు మాత్రం పోలీసు స్టేషన్ చుట్టూ రోజూ తిరుగుతూనే ఉన్నారు. తాజాగా గత శనివారం శింగరాయకొండలోని పట్టాభివారి వీధిలో నివాసముంటున్న కొలతలపూడి సాంబిరెడ్డి కుటుంబ సభ్యులు హైదరాబాద్ వెళ్లే సరికి ఇంట్లో చోరీ జరిగింది. నాలుగు లక్షల నగదు, నాలుగు సవర్లు బంగారం, వెండి వస్తువులను అపహరించారు.ఆ ప్రాంతంలోని ప్రైవేటు సిసి కెమెరాలు పరిశీలించగా అర్ధరాత్రి సమయంలో ఆ ఇంటికి ఇద్దరు వ్యక్తులు వచ్చినట్లుగా పోలీసులు గుర్తించారు. పోలీసులు ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు పని చేయకపోవడం విశేషం. మూలగుంటపాడులోని మంచినీటి ట్యాంకు వద్ద నివాసముంటున్న విశ్రాంత పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ఇంట్లో ఈనెల 1న పట్టపగలే చోరీ జరిగింది. 20 సవర్లు బంగారం, 10 కేజీలు వెండిని అహరించారు. ఆ సమయంలో పోలీసులు చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. ఈ నెల 12న ఉపాధ్యాయుల దంపతుల ఇంట్లో పట్టపగలే ఇంటి తలుపులు పగలగొట్టి బీరువాలో దాచిన 36 సవర్లు బంగారం, అరకిలో సామగ్రిని చోరీ చేశారు. జిల్లా స్థాయి అధికారులు సైతం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సమీపంలోని సిసి కెమెరాలను పరిశీలించారు. ముగ్గురు యువకులు బైకుపై వచ్చి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. నిందితులను పట్టుకొనేందుకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. చోరీకి పాల్పడిన నిందితుల రాష్ట్ర వదిలి వెళ్లినట్లు గుర్తించారు. వారి కోసం గత రెండు రోజుల నుంచి సింగరాయకొండ పోలీసులు చెన్నైలో చక్కర్లు కొడుతున్నారు. నాయుడుపేట వరకూ నిందితుల కదిలికలు సిసి కెమెరాలు లభ్యమయ్యాయి. ఆ తర్వాత వారి జాడ కనిపించలేదని తెలుస్తుంది. చోరీకి పాల్పడింది చెన్నై వారుగా భావించి అక్కడ నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చివరకూ అక్కడ నుంచి ఇద్దరిని తీసుకొచ్చినట్లు సమాచారం. ఏదిఏమైనప్పటికీ వరుస చోరీలతో ప్రజలు లబోదిబో మంటున్నారు. చోరీలు జరిగినప్పుడు పోలీసులు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించి హడావుడి చేస్తున్నారు. ఆ తరువాత చోరీ జరిగిన తీరుపై ఎలాంటి సమీక్షలు సమావేశాలు పెట్టిన పరిస్థితి కనిపించడం లేదు.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు(ఫైల్)

వేలిముద్రలు సేకరిస్తున్న క్లూస్ టీం(ఫైల్)

అసమ్మతి వర్గానికి బుజ్జగింపు

నెల్లూరులో వైసిపి నేతల సమావేశం

ప్రజాశక్తి- శింగరాయకొండ

కొండపి నియోజక వర్గంలో వైసిపి నాయకుల్లో నెలకొన్న విభేదాలను సరిదిద్దే ప్రయ త్నాలను ప్రారంభించారు. అందులోభాగంగా నెల్లూరులో రాజ్యసభ్యులు, వైసిపి కోఆర్డినేటర్ బీదా మస్తాన్‌రావు నివాసంలో వైసిపి అసంతృప్తి నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీదా మస్తాన్‌రావు, వైసిపి కోఆర్డినేటర్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు. వైసిపి ప్రకాశం జిల్లా జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కొండపి నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జికి వరికూటి అశోక్ బాబుకు వ్యతిరేకంగా ఉన్న వారిని, అశోక్ బాబును సమావేశానికి ఆహ్వానించారు. సమావేశానికి రావాలని నాయకులు 13 మందికి సూచించగా 25 మంది అక్కడికి వెళ్లారు. నాయకులు పంతాలు వీడి పార్టీ గెలుపుకోసం పనిచేయాలని సూచించారు. నియోజక వర్గం లోని అందరూ నాయకులను కలుపుకొని పోయి పని చేయాలని అశోక్ బాబుకు సూ చించారు. నెల్లూరులోని బీద మస్తాన్‌రావు నివాసంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు వారం రోజులుగా ప్రచారం జరిగింది. దీంతో పార్టీలోని అసంతప్తులకు ఫోన్ చేసి అందరం కలిసికట్టుగా పని చేద్దామని అశోక్‌బాబు సూచించినట్లు సమాచారం. సమయంలో కొండపి మండలా నికి చెందిన ఓ నాయకుడు పెద్దపెద్దగా మాట్లాడటంతో బయటికీ వెళ్లాలని నాయకులు ఆయన సూచించారు. దీంతో ఆయనతో పాటు అందరూ బయటకు వచ్చినట్లు సమాచారం. ఇటీవల డాక్టర్ బత్తుల అశోక్ కుమార్‌రెడ్డిపై జరిగిన దాడి గురించి సమావేశంలో చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ ఘటనపై సీరియస్‌గా చర్చిస్తున్నట్లు నాయకులు చెప్పినట్లుగా తెలిసింది.

నరసింహారావు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి ప్రాంతంలో పాత్రికేయ వృత్తి ద్వారా నరసింహారావు అందించిన సేవలు చిరస్మరణీయమని యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు షేక్ అబ్దుల్ హై అన్నారు. స్థానిక విశ్వనాథపురం రెండవ లైన్‌లో ప్రజాశక్తి మాజీ జర్నలిస్టు పెండెం నరసింహారావు ప్రథమ వర్ధంతి సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేద తరగతి కుటుంబం నుంచి వచ్చిన నరసింహారావు ప్రజా సమస్యలను ప్రతిబింబించడంలో ముందున్నారన్నారు. మధ్యతరగతి ప్రజానీకం సమస్యలపై ఎప్పటి కప్పుడు ఉద్యమ పత్రిక ప్రజాశక్తిలో ప్రతిబింబించేలా తన వృత్తిని కొనసాగించారన్నారు. గ్రామీణ రైతాంగంలో రైతుల సమస్యలపై అవగాహణతో కూడిన వార్తలు రాయడంలో ఆయన మంచి ప్రావీణ్యత ఉందన్నారు. యటిఎఫ్ సీనియర్ నాయకులు, పొదిలి తాలూకా పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు బాదుల్లా మాట్లడుతూ యుటిఎఫ్ సంఘం అభివృద్ధికి సహాకరించడంలో నరసింహారావు కృషి మరువలేనిదన్నారు. నరసింహారావు పేదల పక్షాన నిరంతరం వార్తలు రాసినట్లు తెలిపారు. తొలుత నరసింహారావు చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు ఐజాక్ బాబు, యుటిఎఫ్ నాయకుడు చంద్రమౌళి, జన విజ్ఞాన వేదిక పొదిలి డివిజన్ కార్యదర్శి దేవ ప్రసాద్, సిఆర్‌పి కిరణ్మయి, ఎల్ఐసి అభివృద్ధి అధికారులు చిరంజీవి, కందుల రవి, ఉపాధ్యాయుడు కృపారావు, సిఐటియు నాయకుడు ఛార్లెస్, పలువురు విలేకర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి మార్కాపురం రూరల్

అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం వచ్చే నెల 2లోపు స్థలాన్ని కేటాయించాలని, లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని దళిత సంఘాల నాయకుల హెచ్చరించారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దళిత సంఘాల నాయకుడు సంద్రపాటి కాలేబు, బహుజన సైన్యం అధ్యక్షుడు జనుమాల. నాగయ్య మాట్లాడారు. అనేక ప్రభుత్వాలు, అధికారులు మారినప్పటికీ మార్కాపురంలో అంబేద్కర్ పేరుతో సామాజిక భవనం లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. గత 20 సంవత్సరాలుగా అంబేద్కర్ సామాజిక భవనానికి స్థలం కేటాయించాలని దళితులుఉద్యమాలు, రిలే దీక్షలు చేసినప్పటికీ పాలకుల నుంచి ఎలాంటి హామీ లేదన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో ఆమరణ నిరాహార దీక్ష చేయగా స్థానిక ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి స్థలం కేటాంయిస్తామని తూతూ మంత్రంగా హామీ ఇచ్చి చేతులు దులుపుకున్నారని తెలిపారు. వచ్చేనెల 2లోపు స్థలం కేటాయించాలని లేకుంటే 3 నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్షలు చేస్తామని తెలిపారు. అవసరమైతే తాడేపల్లి ప్యాలెస్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బహుజన సైన్యం నాయకులు రామాంజనేయులు, ,నాసరయ్య, చినబాబు, చెన్నకేశవులు, ఏసేబు, బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతూన్న దళిత సంఘాల నాయకులు

పిసిపల్లి -2 ఎంఇఒగా శ్రీనివాసులు

పిసిపల్లి : పిసిపల్లి-2 ఎంఇఒగా ఆర్.శ్రీనివాసులు నియ మితులయ్యాడు. ఈ యన గతంలో పిసిపల్లి ఎంఇఒగా పని చేశారు. ప్రస్తుతం పిసిపల్లి హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహి స్తున్నాడు. ప్రస్తుతం పిసిపల్లి -2 ఎంఇఒగా నియమితులయ్యాడు. ఈ సందర్భంగా శ్రీనివాసులుకు యుటిఎఫ్ జిల్లా నాయకుడు ఎ.పోతులూరయ్య, పిసిపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.యేసుబాబు, సిహెచ్.రమేష్ అభినందనలు తెలిపారు.

వీరరాఘవరెడ్డికి నివాళి

శింగరాయకొండ : శింగరాయకొండకు చెందిన వైసిపి నాయకుడు, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు రాజు వెంకటేశ్వరరెడ్డి తండ్రి రాజు వీరరాఘవరెడ్డి ఆనారోగ్యంతో ఆదివారం మతి చెందాడు. విషయం గురించి తెలుసుకున్న వైసిపి నేత తాటిపర్తి చంద్రశేఖర్, వైసిపి నాయకులు తదితరులు వీరరాఘవరెడ్డి మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పాత శింగరాయకొండ శ్రీవరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ రాజు కోటేశ్వరమ్మను, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో మస్తాన్, అనిల్, వైసిపి నాయకులు ఉన్నారు.

రామయ్యచౌదరికి పరామర్శ

ప్రజాశక్తి-కొండపి

టిడిపి ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రామయ్య చౌదరి ఇటీవల అనార్యోగానికి గురయ్యాడు. అందులో భాగంగా ఆయన ఆపరేషన్ చేశారు. చికిత్స అనంతరం స్వగ్రామానికి వచ్చాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న టిడిపి నాయకులు రామయ్య చౌదరిని ఆదివారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. రామయ్య చౌదరిని పరామర్శించిన వారిలో టిడిపి యూత్ మండల అధ్యక్షుడు కాలేషా, నాయకులు నన్నూరి సుబ్బరామాయ్య, అద్దెపల్లి శ్రీను, ఆర్ఎంపి రాము, శంకర్, దేవర, పైడి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

రామయ్యచౌదరిని పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

ఉపాధ్యాయుడికి పరామర్శ

పామూరు : మండల పరిధిలోని మోటరులపాడు గ్రామానికి చెందిన బిటిఎ నాయకుడు, ఉపాధ్యాయుడు ముసలయ్య ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో అనారోగ్యానికి గురయ్యాడు. ఆపరేషన్ చేయించు కొని ప్రస్తుతం తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. అందులో భాగంగా ముసలయ్యను ప్రజా సంఘాల నాయకులు, వైసిపి నాయకులు కటికల వెంకటరత్నం, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోచిపాతల రవికుమార్ మాదిగ, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, ప్రధానోపాధ్యాయుడు కుడారి రామ్మోహనరావు, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గోన దానయ్య, పాపబత్తిని ఏడుకొండలు, కటికల అగస్టీన్ ఆదివారం పరామర్శించారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు రక్షణ కరువు

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ● టిడిపి మినీ మేనిఫెస్టోపై కార్యకర్తలతో సమావేశం

ప్రజాశక్తి-అద్దంకి

రాష్ట్రంలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలకు రక్షణ లేకుండాపోయిందని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. మహానాడులో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ టీడీపీ ప్రిలిమినరీ మేనిఫెస్టోపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అద్దంకి మండలంలోని జార్లపాలెం, చెరువు కొమ్ముపాలెం, మణికేశ్వరం, వేలమూరిపాడు, కొంగపాడు, విప్పర్లవారి పాలెం, బొమ్మనంపాడు గ్రామాల నేతలతో విస్తృతస్థాయి సమావేశం అద్దంకి నాగులపాడు రోడ్డులోని కామేపల్లి కళ్యాణ మండపంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం రాజోలులో గౌడ సామాజిక వర్గానికి చెందిన బీసీ పిల్లవాడు తన అక్కను ఎందుకు వేధిస్తున్నావని ప్రశ్నించినందుకు వైసీపీ కార్యకర్త ఒకరు పదో తరగతి చదువుతున్న అమర్నాథ్ గౌడ్ అనే చిన్న పిల్లవాడిని పెట్రోల్ పోసి నిప్పుపెట్టి కాల్చి చంపడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో అర్థమవుతుందని అన్నారు. వైసిపి పాలనకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి పాలనలో గంజాయి మత్తులో యువత నాశనం అవుతోందని, రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రక్షణలేకుండా పోయిందన్నారు. బాధిత బాలుడు అమర్నాథ్ కుటుంబానికి న్యాయం చేయాలని రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ టిడిపి తరపున రూ.5 లక్షలు ఇచ్చి అండగా నిలిచి ఆదుకున్నారని అన్నారు. రెండు రోజుల క్రితం విశాఖలో ఎంపీ కుటుంబ సభ్యులనే కిడ్నాప్ చేశారంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలో కూల్చడం, చంపడం, వేధించడం తప్ప ఎలాంటి అభివృద్ధి లేదని ధ్వజమెత్తారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ రెడ్డి అదే దళితులపై దమనకాండ చేస్తున్నాడని అన్నారు. వేలాది మంది దళితులపై దాడులు చేశారు. సామాన్యుడి నుంచి శాసన సభ్యుల వరకు ప్రశ్నించిన ప్రతి దళితుడిపైన దాడులకు తెగబడ్డారని పేర్కొన్నారు. ఒక డాక్టర్ సుధాకర్, ఒక అనిత రాణి, ఒక డాక్టర్ అచ్చెన్న ఇలా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. దళిత మేధావి, అజాతశత్రువు, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ బాల వీరాంజనేయ స్వామిపై దాడి ప్రజాస్వామ్య వ్యవస్థకే కళంకమని పేర్కొన్నారు. బ్రిటీష్ కాలంనాటి జీవో1 తెచ్చి ప్రజాస్వామ్యం గొంతు నొక్కొద్దని అసెంబ్లీలో లేవనెత్తడం దళిత ఎమ్మెల్యే చేసిన పాపం అన్నట్టు వైసీపీ ఎమ్మెల్యేలు చేసిన దాడిని తీవ్రంగా ప్రతిఘటించామన్నారు. దళిత ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామిపై దాడి చేయించడం ద్వారా తన ప్రయాణం నేరాలతోనే.. తన యుద్ధం దళితులపైనే అని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మరోసారి తన నైజాన్ని నిరూపించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మాటలు తప్ప చేసిందేమీ లేదని అన్నారు. అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. అన్నీ రోడ్లు పాడైపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రజల నుంచి ఏ రూపంలో డబ్బులు లాగెయ్యాలి అన్న ఆలోచన తప్ప ప్రజలకు ఈ వైసిపి ప్రభుత్వం చేసిందేమీ లేదని అన్నారు. ఈ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవటానికి ఆరోజున అసెంబ్లీలో చంద్రబాబు నాయుడుపై వ్యక్తిగతంగా విమర్శలు చేసి దేవాలయం లాంటి అసెంబ్లీని కౌరవ సభగా మార్చారని దుయ్యబట్టారు. ఈప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసే చంద్రబాబు నాయుడును మరలా ముఖ్యమంత్రిని చెయ్యటానికి, ఈ రాష్ట్రం బాగు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ దిశానిర్దేశం చేశారు.

గ్రామ నాయకులతో మాట్లాడుతున్న శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్

బహుజనుల ప్రాణాలు డబ్బుతో వెల

జై భీమ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమేష్ రాంజీ

ప్రజాశక్తి-రేపల్లె

బహుజన వర్గాలపై జరుగుతున్న హత్యలను డబ్బులతో వెలగట్టి చేతులు దులుపుకోవడం శోచనీయమని, పాలక ప్రభుత్వాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పట్ల ఉన్న కపట ప్రేమకు ఇది నిదర్శనమని జై భీమ్ భారత్ పార్టీ రేపల్లె నియోజకవర్గ కన్వీనర్, బాపట్ల జిల్లా అధ్యక్షులు దోవా రమేష్ రాంజీ ధ్వజమెత్తారు. సోమవారం ఉప్పాలవారిపాలెంలో బాధిత కుటుంబాన్ని దళిత సంఘాల నాయకులతో కలిసి పరామర్శించారు. అక్కను ప్రేమ పేరిట వేధింపులకు గురి చేస్తున్న వైనాన్ని సహించలేక ఎదురు తిరగడమే ఉప్పాల అమర్నాథ్ చేసిన నేరమా అని ప్రశ్నించారు. ఆ మాత్రానికే పాము వెంకటేశ్వర్‌రెడ్డి మరో ముగ్గురు యువకులు గత శుక్రవారం బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం రాజోలు శివారు ఉప్పాలవారిపాలెం గ్రామంలో పదో తరగతి విద్యార్థి ఉప్పాల అమర్నాథ్ గౌడ్‌ను కొట్టి పెట్రోల్ పోసి చంపివేయడాన్ని జై భీమ్ భారత పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. 23 సంవత్సరాల వయసు కూడా లేని నిందితులు నేరానికి పాల్పడిన అనంతరం లొంగిపోవడం వెనక ఎవరి ప్రోద్బలం ఉందో పోలీసు అధికారులు బహిర్గతం చేయాలని కోరారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా సత్వరమే విచారణ జరిపించి దోషులకు కఠినశిక్ష పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మృతుడి కుటుంబానికి జై భీమ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అమర్నాథ్ కుటుంబానికి రక్షణ కల్పించి ఐదు ఎకరాల భూమిని కేటాయించి, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత రాజ్యం రాష్ట్ర అధ్యక్షులు జాలాది ఇస్సాకు, పార్టీ నాయకులు కర్రా బాబురావు, పోతర్లంక శివ వెంకటేశ్వరరావు, పెనుమాక రత్నబాబు, పంతాగాని నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి సిపిఐ పరామర్శ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

బాధితులను పరామర్శిస్తున్న రామకృష్ణ

రాష్ట్రంలో శాంతిభద్రతలు నానాటికి దిగజారుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ విమర్శించారు. పెట్రోలు దాడిలో మృతి చెందిన ఉప్పాల అమర్నాథ్ కుటుంబ సభ్యులను ఆయన ఆదివారం పరామర్శించారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, శాంతి భద్రతలు కొరవడ్డాయని, అధికార దాహంతో భూకబ్జాలు, దిగజారుడు రాజకీయాలు ఎక్కువ అయ్యాయని, కామంతో కళ్ళు మూసుకొని దున్నపోతుల మాదిరిగా అధికార పార్టీ నాయకులు ఊరేగుతున్నారని ఆయన అన్నారు. అభం శుభం తెలియని 14 సంవత్సరాల బాలుడిని కామాంధులు పొట్టన పెట్టుకున్నారని, రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా అనే సందేహం కలుగుతోందని పేర్కొన్నారు. పోలీసులకు లా అండ్ ఆర్డర్‌పై పట్టు తప్పిపోయిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో హోమ్ మినిస్టర్ ఎవరో కూడా తెలియని పరిస్థితి నెలకొంది అంటే పరిపాలన ఏ విధంగా కొనసాగుతుందో అర్థం అవుతుందని అన్నారు. హంతకులకు త్వరగా కఠిన శిక్షలు పడేలా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు విల్సన్, గొట్టిముక్కల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి బీసీ నాయకులు

హంతకులను కఠినంగా శిక్షించాలి

టిడిపి బీసీ నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలానికి చెందిన పదో తరగతి విద్యార్థి అమర్నాథ్‌గౌడ్‌ను వైసీపీ కార్యకర్త వెంకటేశ్వర్లరెడ్డి అమానుషంగా హత్య చేయడాన్ని ఖండిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని బాపట్ల తెలుగుదేశం పార్టీ పట్టణ బీసీ సెల్ నాయకులు పరిశా రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ గౌడ్ మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బలహీనవర్గాలపై రోజురోజుకూ దాడులు పెరిగిపోయాయని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించి ప్రజల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా ఉంటే పోలీసులు అధికార పార్టీ నాయకుల సేవలో తరిస్తూ రాష్ట్రం ప్రశాంతంగా ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తమ సోదరిని వేధించిన వారిని ప్రశ్నించినందుకు విద్యార్థి అమర్నాథ్‌గౌడ్‌ను వైసీపీ కార్యకర్త వెంకటేశ్వర్లరెడ్డి దారుణంగా హత్య చేస్తే వైసీపీ నాయకులు లక్ష రూపాయలు ఇచ్చి రాజీ చేయాలి అనుకోవడం వారి సైకో మనస్తత్వానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నిందితులను కఠినంగా శిక్షించాలని మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సమావేశంలో బాపట్ల పట్టణ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సురగాని శేఖర్, మురళీధరరావు, కర్పూరావు, రామారావు, వెంకట స్వామి, కందుల బాల కోటేశ్వరరావు, రాంబాబు, కృష్ణ గౌడ్, శ్రీనివాసరావు, తిరుపతిరావు, చిన్న బాబు, పార్టీ బీసీ సెల్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో బిసి సెల్ నాయకులు

అమర్‌నాథ్ హత్య పాశవికం: బిసి సెల్

ప్రజాశక్తి-అద్దంకి

బాపట్ల జిల్లా రాజోలు గ్రామానికి చెందిన బలహీన వర్గాలకు చెందిన అమర్నాథ్ అనే పదో తరగతి విద్యార్థిని అగ్రవర్ణాలు అయిన వెంకటేశ్వర్‌రెడ్డి కుల దురహంకారంతో తన ముగ్గురు మిత్రులతో కలిసి పెట్రోల్ పోసి తగలబెట్టి చంపడం అత్యంత పాశవికమని టీడీపీ అద్దంకి బీసీ సెల్ తీవ్రంగా ఆదివారం ఖండించింది. స్థానిక టిడిపి కార్యాలయంలో బీసీ నాయకులు మాట్లాడుతూ దోషులను వెంటనే అరెస్ట్ చేసి ఆ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అద్దంకి పట్టణ అధ్యక్షులు చిన్ని లక్ష్మి శ్రీనివాసరావు, బిసి సెల్ అధ్యక్షులు యారకుల రామాంజనేయులు, బాపట్ల పార్లమెంట్ బిసి సెల్ సోషల్ మీడియా కన్వీనర్ బచ్చల వాసు, ముస్లిం మైనార్టీ సెల్ షేక్ మౌలాలి, షేక్ వలి, మద్ద ఆంజనేయులు, కడియం శ్రీనివాసరావు, షేక్ మదీనా, వినుకొండ సుబ్బారావు, అహ్మద్, వీరాంజనేయులు (వీరా), మిద్దెబోయిన పాపారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తిరునాళ్ల

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని పుట్టావారిపాలెంలో ఆదివారం ఈర్ల గంగమ్మ తల్లి తిరునాళ్ల వైభవంగా జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు మహిళలు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి పొంగలితో గుడి వద్ద ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో బొల్లావుల విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. యువకులు వీరతాళ్లతో వీరంగం వేశారు. గ్రామ సర్పంచి సన్నెబోయిన గురు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ భక్తులు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

స్టెప్ మహాసభలో మాట్లాడుతున్న ప్రత్యూష సుబ్బారావు

స్టెప్ జిల్లా మహాసభ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

స్థానిక శ్రీ భావపురి విద్యాసంస్థలలో స్టెప్ బాపట్ల జిల్లా మహాసభ ఆదివారం విజయవంతంగా జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా స్టెప్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు ప్రసంగిస్తూ సమాజంలో ఎన్నో అవకతవకలు ఉన్నాయని, ఇవి పరిష్కరించబడాలంటే సామాన్యులను శక్తివంతులుగా తయారు చేయాలని అన్నారు. స్టెప్ ద్వారా వ్యక్తుల్ని, కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఉన్నతాభ్యుదయ భావాలతో శక్తివంతులుగా తయారు చేసేందుకు స్టెప్ కృషి చేస్తుందని అన్నారు. స్టెప్ బాపట్ల జిల్లా కన్వీనర్ కోట వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని బాపట్ల, చీరాల, పర్చూరు, రేపల్లె, అద్దంకి, వేమూరు నియోజక వర్గాల్లోని విద్యాసంస్థలలో, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యావేత్తల ద్వారా ట్రైనింగ్ స్కిల్స్ నేర్పేందుకు స్టెప్ ద్వారా రానున్న నెలలో కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆవుల వెంకటేశ్వర్లు, సిహెచ్ విజయ్ కుమార్, సుభాని, ఎ గిరిధర్, డి ఇమ్మానుయేల్, ప్రొఫెసర్ విజయకుమార్, ప్రొఫెసర్ గోరంట్ల శాంతారావు, పి శ్రీమన్నారాయణ, ఎస్‌కె సుభాని, బండికళ్ల బాబూరావు, శంకర ప్రసాద్, నాగలక్ష్మి, టి పావని తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంగా శ్రమిస్తే విజయం

ఐఎఎస్ బొల్లిపల్లి వినూత్న

వినూత్నను సన్మానిస్తున్న శ్రీప్రతిభ కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్
ప్రణాళికాబద్ధంగా శ్రమిస్తే విజయం సొంత మవుతుందని ఇటీవల ఐఎఎస్ సాధించిన బొల్లిపల్లి వినూత్న తెలిపారు. యుపిఎస్‌సి ఫలితాలలో ఐఎఎస్ సాధించిన బొల్లిపల్లి వినూత్నను శ్రీ ప్రతిభ విద్యా సంస్థల యాజమాన్యం ఆదివారం ఘనంగా సత్కరించింది. 2023 ఇంటర్మీడియట్ పరీక్షల్లో స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో ముచ్చటించి విజయం సాధించటానికి ఎలాంటి ప్రణాళిక అవసరమనే విషయాన్ని వివరించారు. వినూత్న మాట్లాడుతూ లక్ష్యాన్ని ఛేధించడానికి ఆత్మవిశ్వాసం, అంకిత భావంతో పాటు ప్రణాళికాబద్ధంగా కష్టిచేస్తే విజయం సాధించవచ్చన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. మహిళా ఐఎఎస్ గా ఇతర సమస్యలతోపాటు మహిళా సాధికారిత, విద్య, పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యమి స్తానన్నారు. ఈ సందర్భంగా వినూత్న, ఆమె తండ్రి డాక్టర్ బి.రవికుమార్‌ను శ్రీ ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతా రామాంజనేయులు, సిఇఒ నల్లూరి జయప్రకాష్ నారాయణ్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- రాచర్ల
ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా వాలంటీర్లు కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు తెలిపారు. స్థానిక బీసీ భవన్‌లో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాలంటీర్లు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. అనంతరం సేవావజ్ర, సేవారత్న, సేవా మిత్ర అవార్డులకు ఎంపికైన వాలంటీర్లను శాలువా, బ్యాడ్జ్, ప్రశంసాపత్రాలతో ఎమ్మెల్యే సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, వైఎస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు గృహ సారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

'కమలా' విద్యార్థినికి ఆల్‌ఇండియా ర్యాంకు

మార్కాపురం :జెఇఇ అడ్వాన్స్ ఫలితాలల్లో స్థానిక కమలా జూనియర్ కళాశాల విద్యార్థిని బుక్కే భవ్యశృతి ఆల్‌ఇండియా 1,018 ర్యాంకు సాధించినట్లు సంస్థల ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పెనుగొండ కేశవరావు, పెనుగొండ పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆల్‌ఇండియా 1,018 సాధించిన భవ్యశృతిని ఘనంగా సత్కరించారు. కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ దేసు సుధాకర్ పాల్గొన్నారు

'స్పందన'కు అభినందనలు

ప్రజాశక్తి-పిసిపల్లి
10వ తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లా స్థాయిలో 3వ ర్యాంకు సాధించిన ముప్పూరి స్పందనను పలువురు అభినందించారు. మండల పరిధిలోని నేరేడుపల్లి హైస్కూల్‌లో 10వ తరగతి చదవిన స్పందన ఉత్తమ మార్కులు సాధించి జిల్లాలో మూడవ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు టి.అంజలిదేవి, పిసిపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ .ఏసుబాబు, సిహెచ్.రమేష్, గ్రామస్తులు అభినందించారు.

జెఇఇ అడ్వాన్స్‌లో శ్రీప్రతిభ విద్యార్థికి ర్యాంకు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్
జెఇఇ అడ్వాన్స్ ఫలితాలలో శ్రీ ప్రతిభ కళాశాలకు చెందిన చేగొండి మదన్ కుమార్ ఆలిండియా 3,461వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ మాట్లాడుతూ జెఇఇ అడ్వాన్స్‌లో వరుసగా ఇది నాలుగవ సారి తమ కళాశాల నుంచి ఐఐటిలో సీటు సాధించినట్లు తెలిపారు. 2022లో నాగళ్ల క్రిష్ణ చైతన్య ఆలిండియా 1,214వ ర్యాంకు, 2021లో కంటు కుసుమిత ఆలిండియా 3,345వ ర్యాంకు, 2019 లో కొండమూరి మదన్ ఆలిండియా 599వ ర్యాంకు, మక్కెన సుదర్శన్ ఆల్ ఇండియా 2,017వ ర్యాంకు, కొప్పోలు

అఖిల్ ఆల్ ఇండియా 2,551వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ర్యాంకు సాధించిన మదన్ కుమార్‌ను శ్రీ ప్రతిభ విద్యాసంస్థల అధినేత నల్లూరి వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ నల్లూరి సీతా రామాంజనేయులు, సిఇఒ నల్లూరి జయప్రకాష్ నారాయణ్ అభినందించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీల నేతల డిమాండ్

మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్
ఒంగోలు నగరంలో నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని నగరానికి చెందిన వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. 'నగరంలో తాగునీటి సమస్య -పరిష్కార మార్గాలు' అనే అంశంపై సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవన్‌లో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. సిపిఎం నగర కార్యదర్శి జి. రమేష్ మాట్లాడుతూ నగరంలో మూడు రోజులకోసారి తాగునీరు సరఫరా చేస్తున్నారని, కరెంటు పోతే నాలుగు రోజులకు ఒకసారి ఇస్తున్నారని తెలిపారు. శివారు కాలనీలకు వారానికోసారి ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందిస్తున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిన కార్పొరేషన్ పాలకవర్గం, అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రతిరోజు నీరు ఇస్తామని వాగ్దానం చేశారని, లేకపోతే ఎన్నికల్లో పోటీ చేయనని చెప్పారని వివరించారు. శివారు కాలనీలకు వారానికోసారి తాగునీటి సరఫరా జరుగుతుంటే ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి గుండ్లకమ్మ శాశ్వత మంచినీటి పథకాన్ని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. విలీనగ్రామాలకు తాగునీటి సరఫరా కోసం ప్రభుత్వం హామీ ఇచ్చిన రూ.339 కోట్ల పథకాన్ని తక్షణమే అమల్లోకి తేవాలని కోరారు. కొప్పోలు, పెళ్లూరు, పేర్నమిట్ట చెరువులను సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులుగా మార్చాలని సూచించారు. పైప్‌లైన్ల లీకేజీలను అరికట్టాలన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల వద్ద స్పేర్ మోటర్లను అందుబాటులో ఉంచాలని కోరారు. పాత పైప్‌లైన్ల స్థానంలో కొత్త పైప్‌లైన్లు వేయడం, శివారు కాలనీలకు పైప్‌లైన్‌లు వేసే పనులు చేపట్టడం తక్షణమే చేయాలని కోరారు. నగరంలో సమగ్ర మంచినీటి సరఫరా కోసం సరైన ప్లాన్ రూపొందించి అమలు చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టి నగర జనాకు అనుగుణంగా మంచినీరు పంపిణీ చేయాలని కోరారు. సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఓవల్ హెడ్ ట్యాంకులను పూర్తి చేయాలన్నారు. ఫిల్టర్ బెడ్‌లను నిర్మించాలన్నారు. ట్యాంకర్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ల సుబ్బారావు, టిబిఎస్.రాజు, సిపిఎం నగర కమిటీ సభ్యులు శ్రీరామ శ్రీనివాసరావు, దారా వెంకటేశ్వర్లు, విశ్రాంత ఉద్యోగులు జి.నరసయ్య, ఎం.శ్రీనివాసులు, సిపిఎం నాయకులు పి.నరసింహారావు, జి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



మాట్లాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-కొనకనమిట్ల
పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని జిల్లాపరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. కొనకనమిట్ల గ్రామంలో అంకాలమ్మ తిరునాళ్ల తిరునాళ్ల సందర్భంగా వైసిపి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభ ఏర్పాటు చేశారు. ప్రభపై బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడారు. నవరత్నాలు పథకం ద్వారా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తన పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను 95 శాతం అమలు చేశారని తెలిపారు. మార్కాపురం నియోజక వర్గాని ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన కల్లబొల్లి మాటలు నమ్మవద్దన్నారు. గతంలో రైతులకు రుణమాఫీ చేస్తామని మోగించినట్లు తెలిపారు. ఇప్పుడు అది చేస్తా ఇది చేస్తానని మ్యానిఫెస్టో పేరుతో మళ్లీ మోసం చేసేందుకు కొత్త తెర తీశారని విమర్శించారు. ఆ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంపిపి మురళీకృష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొడలు, ఎంపిటిసి కల్లం సుబ్బమ్మ, నాయకులు పునుగోటి కొండారెడ్డి, యక్కంటి తిరుపతిరెడ్డి, కల్లం దిబ్బారెడ్డి, తిరుపతిరెడ్డి, పి.వెంకటేశ్వర్లు, సిగినం కొండయ్య, సూరవరపు పెద్దవెంకటరెడ్డి, కోటేశ్వరరావు, మందలపు శ్రీను, యలమంద పాల్గొన్నారు.

రాష్ట్రంలో దుర్మార్గ పాలన నడుస్తోంది
చప్పిడి రామలింగయ్య, ఎంఎంసి మాజీ ఛైర్మన్
రాష్ట్రంలో వైసిపి దుర్మార్గ పాలన నడుస్తోందని, దాన్ని సాగనంపేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పని చేయాలని పొదిలి ఎఎంసి మాజీ ఛైర్మన్ చప్పిడి రామలింగయ్య తెలిపారు. అంకాలమ్మ తిరునాళ్ల సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభపై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కామసాని రామిరెడ్డి , టిడిపి మండల కన్వీనర్ మోరబోయిన బాబూరావు, నాయకులు తాతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, బుర్రెడ్డి, వేంపాటి శ్రీకాంత్‌రెడ్డి, ముక్కాల శ్రీను, నరసింహారెడ్డి, బాషాపతి నాయుడు, గురవయ్య, డేవిడ్ పాల్గొన్నారు.